17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 24 మార్చి 2024 | పేజీలు 11



## నేడు శ్రీవారి బ్రహ్మ గరుడోత్సవం

కదిరి, మేజర్ న్యూస్ : ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మో త్సవాలలో భాగంగా నేడు (ఆదివారం రాత్రి) శ్రీవారి బ్రహ్మగ డోత్సవం వాహనంపై భక్తులకు దర్శన భాగ్యం కల్పించను న్నారు. బ్రహ్మ గరుడోత్సవం వాహ నంలో ఉన్న శ్రీవారిని దర్శించుకునేందుకు స్వామివారి ఇలవే ల్పులు అధిక సంఖ్యలో పాల్గొన్న వారు. స్వామి వారి ఇరువైపులు కర్ణాటక నుంచి కూడా అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకుంటారు. ఈ కార్యక్రమా నికి ఉభయదారులుగా బీ.పీ. నారాయ ణప్పశెట్టి, రెడ్డమ్మ కుటుంబ సభ్యులు, బే రివర్తకులు కుటాగుళ్ళ వాసులు వ్యవహరించ నున్నారు.



- సుడిగాలి పర్యటన.. ఆకస్మిక తనిఖీలతో ముగిసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ పర్యటన..
- ఆన్లైన్లో పరీక్ష రాస్తున్న అంధ విద్యార్థులకు.. అధికారులకు అభినందనలు...
- క్రమశిక్షణ రాహిత్యం క్యాన్సర్ తో సమానమని.. ఏడి నాగరాజు పై ఆగ్రహం...
- ఒక పరిశీలన.. 7 ఆకస్మిక తనిఖీలు.. ఆందోళనకు గురైన ఉపాధ్యాయులు...
- వీడ్కోలు పలికిన డీఈవో వరలక్ష్మి విద్యాశాఖ అధికారులు

# ఊపిరి పీల్చుకున్న విద్యాశాఖ..

అనంతపురం విద్య, మేజర్ న్యూస్

అనంత విద్య శాఖ ఊపిరి పీల్చుకుంది. అనంత జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నట్లు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ స్వయంగా ఆర్జెడి, డి ఈ ఓ కు సమాచారం ఇవ్వడంతో గత రెండు రోజులుగా విద్యాశాఖ అధికారులు బిజీ బిజీ గా కనిపించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యటన ఏర్పాట్ల ను ఆర్ జె డి సూచనలతో డీఈఓ వరలక్ష్మి దగ్గరుండి పరిశీలించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యటన షెడ్యూల్ ప్రకారం రాప్తాడులో 13 మంది అంధ విద్యార్థులు ఆన్లైన్ ద్వారా రాస్తున్న పరీక్షల ప్రక్రియను పరిశీలన అనంతరం ఆయన ఎక్కడ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు అని ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు ఉత్కంఠకు గురయ్యారు. శనివారం ఉదయం ప్రశాంతి ఎక్స్ప్రెస్ లో అనంతపురం చేరుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తొలుత మూడవ రోడ్డు లోని శారద ప్రైమరీ స్కూల్ ను సందర్శించారు. విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. అనంతరం సునీత నగర్ లోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. సెంటర్ లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, పాలు గుడ్లు బాలామృతం తదితర వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మిగతా 3లో



## పారిశుధ్యం విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే
# చర్యలు తప్పవు
### కమిషనర్ వై.మేఘు స్వరూప్

**అనంతపురము కార్పొరేషన్, మేజర్ న్యూస్:** పారిశుధ్యంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అనంత నగరపాలక కమిషనర్ .మేఘు స్వరూప్, సిబ్బందిని హెచ్చరించారు. శనివారం అనంతపురము నగరపాలక సంస్థ పరిధిలోని విధ్యుత్ నగర్ రోడ్డు, ఆదర్శ నగర్,శారదా నగర్, ఆర్.టి ఓ ఆఫీస్ రోడ్డు, జె.ఎన్.టి యు రోడ్డు, విజయనగర కాలనీ తదితర ప్రాంతాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ చాలా ప్రదేశాలలో పారిశుద్యం మెరుగుపరచాలని, ప్రధాన రహదారులు మరియు రోడ్ల పై చెత్త కనిపించకూడదని,

మిగతా 3లో



## సొంతగూటికి చేరుకున్న ఫైజుల్లా ఖాద్రి...
### జెసి సమక్షంలో టిడిపి తీర్థం...

**అనంతపురం, మేజర్ న్యూస్:**

తాడిపత్రి ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు ఫైజుల్లా ఖాద్రి తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. గతంలో టిడిపి నుంచి వైసీపీకి వెళ్లిన ఆయన అక్కడ ఇమడలేక తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తాడిపత్రి నియోజకవర్గంలో జెసి కుటుంబ హవ బలంగా వీస్తున్న నేపథ్యంలో ఫైజుల్లా ఖాద్రి టిడిపి సైకిల్ ఎక్కారు. ముస్లిం మైనార్టీ వర్గాల్లో మంచి సత్సంబంధాలు కలిగిన ఖాద్రీ టిడిపిలోకి తిరిగి రావడం పట్ల పలువురు నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రోజురోజుకి తెలుగుదేశం పార్టీ ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలోనే ఖాద్రికి టిడిపి కండువా కప్పి

మిగతా 07 ▸▸

## జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌తో కలసి స్ట్రాంగ్ రూమ్స్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



రాయదుర్గం, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎం కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్‌లలో అన్ని ఏర్పాట్లు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి ఆదేశించారు. శనివారం సాధారణ ఎన్నికల దృష్ట్యా రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రాయదుర్గం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎం కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్‌లను

మిగతా 7లో



# జోరుగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం
### 200 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ

తనకల్లు, మేజర్ న్యూస్ :

మండల కేంద్రం నుండి రాచినేపల్లి వరకు 200 ద్విచక్ర వాహనాలతో వైయస్సార్సిపి కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహమ్మద్, నాయ కులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాచినేపల్లి, బండకాడ పల్లి, దిగువ, ఎగువ దళిత వాడలు, కాట్నేపల్లి, పాముదు ర్తివారి పల్లి గ్రామాలలో శనివారం గడపగడపకి తిరుగు తూ జరగబోయే

మిగతా 5లో



04

# ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

- పేదల పక్షాన నిలిచిన వైస్సార్సీపీని గెలిపిద్దాం
- శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు
- అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి ఎం. శంకర నారాయణ

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :

పేదల పక్షాన నిలిచిన వైస్సార్సీపీని రానున్న ఎన్నికలలో మెజారిటీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని వీరాంజనేయులు, ఎం.శంకర్ నారాయణ అన్నారు. బుక్కరాయసముద్రం మండలం నీలాంపల్లి గ్రామంలో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా, పార్టీ జెండా ఊపి ఎన్నికల ప్రచారాన్ని



## నిరాశ్రయుల వృద్ధాశ్రమంలో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు...


నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న రామ్ చరణ్ అభిమానులు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామి నాయుడు.. రామ్ చరణ్ యువశక్తి పిలుపుమేరకు రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు భవాని రవికుమార్ సూచనలతో రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా కార్యదర్శి అక్కిరాజు సాగర్ ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక కమలానగర్ మహిళ నిరాశ్రయుల వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఆశ్రమానికి అవసరమైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత చలపతి, రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్, సీనియర్ చిరంజీవి అభిమానులు శామీర్, సురేష్, జెకె రమేష్, నాగేంద్ర ధను, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు, జిల్లా ఉపాధ్యక్షులు వరుణ్, నగర అధ్యక్షులు తిమ్మప్ప, జిల్లా ఆర్గనైజ్ కార్యదర్శి గణేష్, నగర ప్రధాన కార్యదర్శి చిరు, లోకేష్, జిత్తు, భార్గవ్ చరణ్ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కు ఘన నివాళి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏఐడీఎస్ఓ ఎఐడివైఓ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. భగత్ సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని సంఘాల ఆధ్వర్యంలో చేపట్టారు. భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## ఎస్ఎస్‌బిఎన్ పీడి, గుండెపోటుతో మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఎస్.ఎస్.బి ఎన్ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రమోహన్ (52) శనివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. జిల్లా నుంచి సౌత్ జోన్ క్రికెట్ టోర్నీ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి జిల్లా నుంచి అత్యంత ప్రతిభ కనబరిచిన క్రికెటర్ గా రాష్ట్రం మొత్తం గుర్తింపును తెచ్చుకున్నారు. ఫిజికల్ డైరెక్టర్ గా ఎస్ ఎస్ బి ఎన్ ఫిజికల్ డైరెక్టర్ గా ఎంతోమంది క్రీడాకారులను జిల్లా నుంచి రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దారు. ఆయన మృతి క్రీడా లోకానికి తీరని లోటని క్రీడా అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతికి జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఇతర క్రీడా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతికి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం ఉదయం 10 గంటలకు నగరంలోని శారద నగర్ లో ఉన్న స్మశాన వాటికలో నిర్వహిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## అనంత సేవ శిఖరం అవార్డు అందుకున్న విజయసాయి కుమార్




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** భారత స్వాతంత్ర్యమ్ కొరకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తమ ప్రాణాలను అతి చిన్న వయస్సులో భారత మాత ప్రాణాల వద్ద పుష్పాలుగా ఉంచినటువంటి స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ ల ఉరి కంబం ఎక్కినా రోజును షహీద్ దివాస్ గా జరుపుకోవడం ఆనవాయితీ.ఈ షహీద్ దివాస్ సందర్భంగా జాతీయ జన సేవ ట్రస్ట్ ఆద్వర్యంలో కె.ఎస్.ఎన్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యాప్తంగా వచ్చినటువంటి యువతీ, యువకులతో యూత్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా బి.జె.పి పార్టీ జిల్లా అద్యక్షులు సంది రెడ్డి శ్రీనివాసులు, నెహ్రూ యువ కేంద్ర డి.డి.ఓ శ్రీనివాసులు, జన సేవ ట్రస్ట్ జాతీయ అద్యక్షులు ఆది శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ కు అనంత సేవ శిఖరం అవార్డు ను బి.జె.పి పార్టీ జిల్లా అద్యక్షులు సంది రెడ్డి శ్రీనివాసులు, నెహ్రూ యువ కేంద్ర డి.డి.ఓ శ్రీనివాసులు, జన సేవ ట్రస్ట్ జాతీయ అద్యక్షులు ఆది శేషు చేతుల మీదుగా అందించారు.





## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహనీయుని విగ్రహావిష్కరణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, మహనీయుని ఆశయ సాధనకు మనందరం కృషిచేసి భావితరాల వారికి మార్గదర్శకం కావాలని చింతపర్తి చంద్రయ్య, అనంత ఎర్ర సితార ఆదినారాయణ, ఎస్కే యూనివర్సిటీ ప్రొఫెసర్ బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. పట్టణంలోని మూడవ వార్డు జోగప్ప కట్ట వద్ద శనివారం మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు తమ్మన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. తొలుత చింతపర్తి చంద్రయ్య అంబేద్కర్ విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించి మహనీయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగించారు. విగ్రహ దాత సూపర్ మార్కెట్ నిర్వాహకులు గంగోల రాజు ను అభినందించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దళిత బాంధవుడు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అభినందనీయమని కొనియాడారు. మహనీయుని ఆశయాలను త్రికరణ శుద్ధితో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. బడుగు బలహీన అట్టడుగు వర్గాల బాగు కోసం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ తన వ్యక్తిగత జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. దళితులు, అట్టడుగు వర్గాలు ప్రస్తుతం ఉన్నత స్థాయికి చేరుకోవడంలో అంబేద్కర్ చొరవే అని గుర్తు చేశారు. చదువు లేకపోతే బతుకులేదన్న విషయాన్ని గ్రహించి భావితరాలు ప్రతి ఒక్కరు చదువుకునేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు తేజ, కృష్ణ, చాముండి, మోహన్ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు, దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు మీనుగ గోపాల్, చంద్రశేఖర్, సిపిఐ నాయకులు చెన్న రాయుడు, జయప్రకాష్, ఎంఈఓ ఈశ్వరప్ప, రామన్న, ఎస్. కుళ్లాయప్ప, అడ్వకేట్ హరి, నాగప్ప, ప్రభాకర్, సుభాష్ చంద్రబోస్, రమేష్ , వజ్రకరూరు రాజు, అంకె తిప్పేస్వామి, లక్ష్మన్న, వెలిగొండ బసవరాజ్, పుష్పాంజలి, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 'పది' ఫిజికల్ సైన్స్ పరీక్ష

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాల్లో శనివారం పదవ తరగతి ఫిజికల్ సైన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. రెగ్యులర్ 31,330, ప్రైవేట్ 5057 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా రెగ్యులర్ విద్యార్థులు 372 ప్రైవేట్ విద్యార్థులు 2672 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం జరిగిన ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలకు 2621 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2376 మంది హాజరు కావడంతో 214 మంది గైర్హాజరయ్యారు. పదవ తరగతి పరీక్షలకు 897 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 815 మంది హాజరు కావడంతో 82 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించండి : తహశీల్దార్ శేషఫణి

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ శేషఫణి కార్యాలయ సిబ్బందికి సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో



వీఆర్వోలు, వీఆర్ఎలతో ఆయన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తీ అయ్యేవరకూ సిబ్బంది ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని వీఆర్వోలకు, వీఆర్ఎలకు సూచించారు. పోలింగ్ స్టేషన్ల పరిశీలన. ఎన్నికల నిర్వహణ తదితర పనుల్లో భాగంగా ఎన్నికలు పూర్తీ అయ్యేవరకూ ఎంతోమంది అధికారులు గ్రామాల్లో పర్యటించడం జరుగుతుందని, కావున ఆసమయంలో ఆయా గ్రామాల వీఆర్వోలు, వీఆర్ఎలు తప్పనిసరిగా అందుబాటులో ఉండటమే కాకుండా ఎప్పటికప్పుడు ఆ సమాచారాన్ని తమకు చేరవేయాలని సూచించారు. వీఆర్ఎలు తప్పనిసరిగా ఐడీ కార్డులు ధరించాలని, గ్రామాల్లో ఎటువంటి ప్రకృతి వైపరిత్యాలు సంభవించిన వెంటనే తమకు సమాచారం అందజేయాలని సూచించారు. ఎన్నికలు పూర్తీ అయ్యేదాకా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అప్పజెప్పిన పనులను సమర్థవంతంగా పూర్తీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్ ప్రసాద్, ఆర్పి రాజేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో హోలీ సంబరాలు..


సాయి విజ్ఞాన పాఠశాల

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు కరుణాకర్ బాబు, ఎంపీ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య రామ్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన మాసం పౌర్ణమి రోజు వచ్చే హోలీ అందరి జీవితాల్లో రంగులు నింపాలని అభిలాషించారు. అనంతరం విద్యార్థులతో కలిసి రంగులు చల్లుకొని తమ ఆనందం వ్యక్తం చేశారు.

## క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు - సిఐ రామసుబ్బయ్య



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు డిఎస్పి శివభాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని గుంతకల్లు ఒకటో పట్టణ సీఐ కె రామసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భగా సిఐ మాట్లాడుతూ అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్, బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే, వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని రామసుబ్బయ్య హెచ్చరించారు. ఐపీఎల్ క్రికెట్ 2024 నేపథ్యంలో పట్టణం మొత్తం విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెంచడం జరిగిందని సిఐ కే రామసుబ్బయ్య తెలిపారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. ఏపీ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్, చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే సదరు సమాచారాన్ని, పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, సిఐ కె రామసుబ్బయ్య తెలియచేశారు. ముఖ్యంగా యువత, క్రికెట్ మట్కా బెట్టింగ్, కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తమ తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా బ్రతకాలని, బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా, ఉండాలని ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎలక్షన్ కోడ్ నిబంధనలు పాటించాలని, ఎలక్షన్ కోడ్ నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కె రామసుబ్బయ్య తెలియజేశారు.

## వైసీపీని వీడి 20 కుటుంబాలు టిడిపిలో చేరిక

తాడిపత్రి మేజర్ న్యూస్ : వైసీపీని వీడి టిడిపిలోకి తాడపత్రి మండల పరిధిలోని వరదాయ పల్లికి చెందిన 20 కుటుంబాలు శనివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తన నివాసంలో కార్యకర్తలకు టిడిపి కండువా కప్పి సాగర్వంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు టిడిపిలో చేరిన అనంతరం తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం తమ సాయ శక్తులతో కృషి చేస్తామని తెలిపారు.సైకిల్ గుర్తుకు ఓటు వేయించి వేసి



తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీ. కొండయ్య, పి.కొండయ్య, రంగయ్య, కొండారెడ్డి, జనార్దన్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాఘవరెడ్డి, రవీంద్రారెడ్డి, చిన్నపరెడ్డి, రామాంజనేయులు, వీరితోపాటు మరికొంతమంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు 77 మంది విద్యార్థులు గైర్హాజరు : ఎంఈఓ మల్లారెడ్డి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని శనివారం జరిగిన ఫిజికల్ సైన్స్ పరీక్షలకు 77 మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2.శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 3.ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లలో మూడు కేంద్రాలలో 589 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 512 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని 77 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాలేదని, శనివారం ఫ్లయింగ్ స్క్వాడ్ నరసింహారెడ్డి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని ఎంఈఓ తెలిపారు.

# ఊపిరి పీల్చుకున్న విద్యాశాఖ..

మొదటి పేజీ తరువాయి

పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. అక్కడి నుండి కె ఎస్ ఆర్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. ఆ తర్వాత రాప్తాడు హై స్కూల్ లో అంద విద్యార్థులు ఏ విధంగా ఆన్లైన్ పరీక్ష రాస్తున్నారు పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాప్తాడు మోడల్ స్కూల్ సందర్శన అనంతరం మధ్యాహ్నం బుక్కరాయసముద్రం హైస్కూల్ ను తనిఖీ చేశారు. అనంతపురం లో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ ను తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చారు. ఈ విధంగా ఒక పరిశీలన.. ఏడు తనిఖీలతో పర్యటన ముగించుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సాయంత్రం కొండవీడు ఎక్స్ప్రెస్ ద్వారా విజయవాడ బయలుదేరి వెళ్లారు. ఆయనకు డీఈఓ వరలక్ష్మి ఇతర విద్యాశాఖ అధికారులు వీడ్కోలు పలికారు.

### క్రమశిక్షణ రాహిత్యం క్యాన్సర్ తో సమానం.. ఏడి నాగరాజు పై ప్రిన్సిపల్ సెక్రటరీ ఆగ్రహం..



మిడ్ డే మీల్స్ ఎడి నాగరాజు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్

క్రమశిక్షణ రాహిత్యం క్యాన్సర్ తో సమానం అని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ విద్యాశాఖ ఏడి నాగరాజుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా శాఖకు సంబంధించి అత్యున్నత అధికారి పర్యటిస్తున్న సందర్భంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ తీవ్రంగా తప్పు పట్టారు. ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో జిల్లా పర్యటనకు తను వస్తే మీరు సమయపాలన పాటించకపోవడం ఏమిటని... నిలదీశారు. మీ పద్ధతి మార్చుకొని పక్షంలో చర్యలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో తాను పర్యటించినప్పుడు ఇన్చార్జ్ డిఇఓగా కూడా ఉన్న నాగరాజు ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆగ్రహానికి గురైన విషయం విధితమే.

### దేశంలోనే అనంత ది బెస్ట్.. అంధ విద్యార్థులు.. అధికారులకు ప్రిన్సిపల్ సెక్రటరీ అభినందన

ఆన్లైన్ ద్వారా పదవ తరగతి పరీక్షలు రాయడం దేశంలోనే అనంత జిల్లాకు సాధ్యమైంది. దీంతో దేశంలోనే అనంత ది బెస్ట్ గా నిలిచిందని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. గత సంవత్సరం ఆన్లైన్ ద్వారా పరీక్షలు రాసిన ఆరుగురు అందరి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించారు. ప్రస్తుతం 13 మంది అంద విద్యార్థులు ఆన్లైన్ ద్వారా పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ హర్షం వ్యక్తం చేస్తూ... ఆన్లైన్ ద్వారా పరీక్షలు రాస్తున్న అంద విద్యార్థులను, వారిని ప్రోత్సహిస్తూ అన్ని ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులను ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రత్యేకంగా అభినందించారు.

### ఉపాధ్యాయ లోకంలో కనిపించిన ఆందోళన..

ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రకాష్ అనంత జిల్లాలో పర్యటించడంతో ఉపాధ్యాయ లోకంలో ఆందోళన స్పష్టంగా కనిపించింది. మరి ముఖ్యంగా అనంత జిల్లా కేంద్రంతో పాటు సమీప ప్రాంతాల పాఠశాలల ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యటన ముగిసే వరకు పూర్తి అటెన్షన్ లో ఉండిపోయారు. ఇటీవల జిల్లాలో పర్యటించిన ఆయన తన దృష్టికి వచ్చిన లోపాల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజు, డిప్యూటీ డిఇఓ లను మందలించారు. ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారు. దీంతో ఆ భయం ఉపాధ్యాయ లోకంలో స్పష్టంగా కనిపించింది. ఎప్పుడు ఏ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తారో అన్న ఆందోళన వారిలో తొనికిసలాడింది. ప్రవీణ్ ప్రకాష్ పర్యటన ముగించుకుని వెళు న్నారన్న వార్త వాట్సాప్ గ్రూపుల్లో కనిపించగానే ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.





# ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు

**- మెట్టు విశ్వనాథ్ రెడ్డి**



కనేకల్లు, మేజర్ న్యూస్ : మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి మరిన్ని ప్రజారాంజిక సంక్షేమ పథకాలతో జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రజలకు సేవ చేస్తారని రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పూలచెర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. పూలచెర్ల గ్రామంలో ఇంటింటికి మెట్టు కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో మెట్టు విశ్వనాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక పార్టీ శ్రేణులతో ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. సందర్భంగా మెట్టు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు మళ్లీ ప్రతి పేదవాడి అందాలన్న, సువర్ణపాలన కొనసాగాలన్న వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా మెట్టు గోవింద రెడ్డి ని, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ గని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ బ్యాంకు అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి. మాజీ అధ్యక్షులు మారేన్న, జెడ్పిటిసి పద్మావతి మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, మాజీ వైస్ చైర్మన్ వంద్రప్ప, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, ఆది సద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్ రెడ్డి, రచుమర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి... అభివృద్ధి అంటే కేశవ్

**- మండల టిడిపి నాయకులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం మండల టిడిపి నాయకులు కన్వీనర్ ప్రసాద్, మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, దుద్దేకుంట తిమ్మప్ప, సర్పంచ్ రామ్మోహన్ రామసాగరం రాము విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ శుక్రవారం రామసాగరం గ్రామంలో జరిగిన వైఎస్ఆర్ సీపీ కార్యక్రమంలో మాజీ మంత్రి శంకర నారాయణ మాట్లాడదాం చాలా విడ్డూరంగా ఉందన్నారు. మొన్న టిడిపి మండల నాయకులు విలేకర్ల సమావేశంలో దొంగ ఇంటి పట్టాలు ఇచ్చే నాయకులు దొంగ నాయకులు అని అంటే వైఎస్ఆర్సిపి మండల నాయకులు టిడిపి నాయకులను అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ ఉపయోగిస్తున్నారని ఇలా మాట్లాడటం వాళ్ళ విజ్ఞతకే విడిచిపెడుతున్నామని అని మాట్లాడినారని కానీ మాజీ మంత్రి శంకర్ నారాయణ రామసాగరంలో ప్రజల సమక్షంలో ఎమ్మెల్యేకేశవ్ వస్తే చీపర్లు, చాట్లతో పట్టుకొని స్వాగతం పలుకుతారు అని వాడిన భాష బాగుందా అది అన్ పార్లమెంటరీ బాషా కాదా అని ప్రశ్నించారు. కేశవ్ జనంలో లేడు ఎన్నికల్లో మాత్రం వస్తాడు ఐదు సంవత్సరం ఎక్కడ, కరోనా కాలంలో ఎక్కడున్నాడని అనే వైఎస్ఆర్సిపి నాయకులు అంటున్నారు అదే కేశవ్ ప్రజల్లో లేకపోతే 20సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రజలు ఎలా ఎన్నుకుంటారని ప్రజల్లో తిరుగుపోతే ఎలా గెలిపిస్తారని సూటిగా ప్రశ్నించారు. విశ్వేశ్వర రెడ్డి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు తప్ప సొంతంగా ఒక పథకమైన ఒక అభివృద్ధి కైన నిధులు తెచ్చాడా అని టిడిపి నాయకులన్నారు. అదే కేశవ్ టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఒకేసారి 50 వేల ఎకరాలకు డ్రిప్పు తెచ్చిన ఘనత కేశవ్ ది అని డ్రిప్పు పరికరాలు ఇప్పటికీ కుప్పుల కుప్పలుగా ఉన్నాయన్నారు. 2014 బి15లో ఉరవకొండ టౌన్ లో ఒక సెంటు లక్ష నుండి రెండు లక్షల వరకు ఉండేదని అదే టిడిపి ప్రభుత్వం వచ్చినంక ఎంత అభివృద్ధి చెందిందని ఇప్పుడు సెంటు 25 లక్షలు పలుకుతుందని ఇది అభివృద్ధి కాదన్నారు. అలాగే అప్పట్లో నియోజకవర్గంలో పరిశ్రమ రావాలంటే నక్సలైట్లు రాడికల్స్ ఉన్నారని ఎవరు పరిశ్రమలకు ముందుకు రాని సమయంలో ఉరవకొండకు గాలిమర్లు తెచ్చి కోట్లు విలువచేసే వస్తువులను అడవుల్లో వేసిన దానికి భద్రత కేశవ్ కల్పించినది వాస్తవం కాదా అన్నారు. టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధికి, వైసిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం అంటే మీరు చర్చకు రారని టిడిపి నాయకులు అన్నారు. మొట్టమొదట డ్వాక్రా సంఘాలను తెచ్చిందే చంద్రబాబునాయుడు అని ఈ మహిళా సంఘాలకు వైసిపి ప్రభుత్వం అవి, ఇవి చేసినామని గొప్పలు చెప్పుకోవడం ఎంతవరకు సమం జసం అన్నారు. ఇప్పుడు సంఘాలకు 10 నుంచి 20 లక్షల వరకు లోన్లు ఇస్తున్నారంటే చంద్రబాబు ఘనత అని అన్నారు. అప్పట్లో మహిళలకు ఉచితంగా గ్యాస్ ఇచ్చింది చంద్రబాబునాయుడు అన్నారు. మహిళలకు రెండుసార్లు పసుపు కుంకుమ కింద నగదు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. అలాగే ఒకప్పుడు మండలంలోని టిడిపి నాయకులు సైకిల్ మీద పోయేవారని టిడిపి ప్రభుత్వంలో సంపాదించుకొని కారులో తిరుగుతున్నారని వైసిపి వారు అంటున్నారని మాకు ఎప్పటినుంచి కార్లు ఉన్నాయని టిడిపి నాయకులు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ చౌదరి, నారాయణస్వామి, ఓబులప్ప, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలల మెరిట్ లిస్ట్ విడుదల

**ఎంపికైన అభ్యర్థులకు సెల్ ఫోన్ లకు సమాచారం**

**ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

అనంతపురము, సత్యసాయి జిల్లాల లోని ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలు, అంబేద్కర్ గురుకులాలలో 5 వ తరగతి ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థుల ఫలితాలలో పొందిన మార్కుల సీట్ల సంఖ్యను బట్టి అడ్మిషన్ సెలక్షన్ లిస్ట్ ను రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసినట్లు ఉమ్మడి జిల్లాల కో ఆర్డినేటర్ ఏ.మురళీ కృష్ణ శనివారం ప్రకటన లో తెలిపారు. అనంతపురము జిల్లాలోని 640 సీట్ల కోసం 640 మంది విద్యార్థులు , సత్య సాయి జిల్లాలోని 560 సీట్ల కోసం, 560 విద్యార్థులు ఎంపిక జరిగిందని తెలిపారు. 5 వ తరగతి అడ్మిషన్ కోసం ఎంపిక ఐన వారి సమాచారమును అప్లికేషన్ సమయంలో ఇచ్చిన మొబైల్ నెంబర్ లకు అందించామని, వెబ్సైటు లో కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు . ఎంపికైన విద్యార్థులు అలాట్మెంట్ ఆర్డర్ డౌన్లోడ్ చేసుకుని ఆయా గురుకులాలను సందర్శించి, అడ్మిషన్ కు కావలసిన డాక్యుమెంట్ లతో, 06 ఏప్రిల్ లోపు అడ్మిషన్ ను పొందాలని చేశారు . చివరి తేదీ తరువాత వచ్చిన అడ్మిషన్ లు పరిగణించబడవని తెలిపారు. ఆ సీట్లు మెరిట్ లిస్ట్లో తరువాతి విద్యార్థులకు సీట్ కేటాయించబడునని తెలిపారు. అప్లికేషన్ సమయంలో తల్లిదండ్రులు స్వయంగా ఇవ్వబడిన గురుకులాలు ఆప్షన్ వరుస క్రమంలో మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించారని, వేరే గురుకులం లో సీట్ ట్రాన్స్ఫర్ లకు అవకాశము లేదని మురళీకృష్ణ తెలిపారు. సీట్ల కేటాయింపు మెరిట్ ఆధారంగా జరుగుతాయని, ఎటువంటి సిఫారసు లేఖలు పరిగణించబడవని తెలిపారు. ఎటువంటి మధ్యవర్తులను ఆశ్రయించవద్దని , అడ్మిషన్ లకు సంబందించిన ప్రతి విషయమూ పేపర్ ప్రకటన ద్వారా లేదా గురుకులాల ప్రిన్సిపాల్ ద్వారా తెలియపరుస్తామని మురళీకృష్ణ తెలిపారు.

### పారిశుధ్యం విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి

పారిశుధ్య పనులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరిం చారు. హమాలీ కాలనీ నందు కాలి ప్రదేశాలలో ఎక్కువ చెత్త పడివుండడం గమనించి ఇకపై అక్కడ చెత్తను వేయకుండా చర్యలు చేపట్టాలని, అలాగే చెత్తని ఎప్పటికప్పుడు తొలిగించేలా ఏర్పాటు చేయాలనీ సంబంధిత పారిశుధ్య అధికారులకు సూచించారు. నగరపరిధిలో ఎప్పటికప్పుడు చెత్తను తరలించేలా అన్ని చర్యలు చేపడుతున్నట్లు అయినా ఇంకా ఎక్కడైనా సరే పారిశుధ్యం లోపించిన మరియు అపరిశుభ్రముగా ఉన్న నగరపాలక పారిశుధ్య కార్యదర్శులకు లేదా సిబ్బంది కి వెంటనే సమాచారం అందించాలని నగరప్రజలకు కోరారు.

# గుండె పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**- సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గుండెపట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలను వెంటనే తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణములో అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరమునకు ముఖ్యఅతిథిగా జడ్జి గీతావాణి పాల్గొన్నారు. ఈ శిబిరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లాయర్ సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో జి ఆర్ బి ఎస్/బీపీ/ ఈసీజీ/ 2డి ఎకో ఉచితంగా నిర్వహించారు. కిమ్స్ సవేరా హాస్పిటల్ ప్రత్యేక వైద్య నిపుణులచే గుండె నొప్పి,, చాతి నొప్పి,గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలగడం, చాతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి వాటికి వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్య సలహాలను కూడా ఇవ్వడం జరిగింది. మొత్తం జడ్జిలతో పాటు న్యాయవాదులు కోర్టు సిబ్బంది కలిసి 110 మందికి వైద్య చికిత్సలను అందించడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు లాయర్ సుబ్బారావు తెలిపారు. ఇటువంటి శిబిరాలు నిర్వహించడం పట్ల సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి, పిడిమ్. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శివపార్వతి, ఏటీఎం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య సాయి లు తమ సంతోషాన్ని తెలిపారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉంటే ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల విధులలో పొరపాట్లకు తావు ఇవ్వరాదు

**- నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల విధుల్లో పొరపాట్లకు తావు ఇవ్వరాదని ఆర్డిఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ కార్యాలయ సమావేశ భవన్లో సెక్టార్ ఆఫీసర్స్ కు రూట్ ఆఫీసర్స్ కు సార్వత్రిక ఎన్నికల విధులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో బాధ్యతతో కూడిన విధులను నిర్వర్తించాలని, ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా, తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అందరూ తమ సహాయ సహకారాలను అందించాలని తెలిపారు. అదేవిధంగా తాము పంపిణీ చేసిన ప్రొఫార్మాను ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం భర్తీ చేసి వెంటనే మాకు సమర్పించాలని తెలిపారు. నిర్లక్ష్య ధోరణి ఉంటే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అదేవిధంగా ప్రతి వార్డు లలోని పోలింగ్ బూతులలో అన్ని వసతులు సౌకర్యాలు ఉన్నాయా, లేదా వెంటనే పరిశీలించాలన్నారు. మహిళలకు, పురుషులకు వేరువేరు బాత్రూములు, ర్యాంపు, నెట్వర్కు గాలి, వెలుతురు, పోలింగ్ బూతులు ఏ స్టేజిలో ఉన్నాయి అన్న వాటిని కూడా తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. కావున సార్వత్రిక ఎన్నికలు సజావుగా విజయవంతంగా నిర్వహణకు తమ విధులను, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించాలని తెలిపారు. విధులలో అనుమానాస్పద విషయాలు ఉంటే సంబంధిత అధికారులకు తెలిపి, నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ధర్మవరం తహాశీల్దార్ రమేష్, ఎన్నికల ఉప తహాశీల్దార్ షణ్ముఖ యాదవ్, నియోజకవర్గ సెక్టార్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్ 70 మంది పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు మరపురానివి

**- ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు అందించే సేవలు మరుపు రానివని, ప్రజల వద్ద మంచి గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల సూపర్డెంట్ గా ఉంటూ బదిలీ అయిన పద్మలత కు అభినందన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు, ఏఎన్ఎంలు, సిస్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, అధికారులు అందరూ కలిసి పద్మలత దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నజీర్ మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా వైద్య వృత్తి ఎంతో అమూల్యమైనదని, పవిత్రమైనదని తెలిపారు. ఆ వైద్య వృత్తికి పూర్తి దశలో సేవ చేసినప్పుడే వైద్యులందరికీ మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పద్మలత సూపర్డెంట్ గా నాలుగు సంవత్సరాలు చేసిన సేవలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చెందడంతో పాటు, ఆసుపత్రి సమస్యలు పరిష్కరించడంలో వారు కీలకపాత్ర వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించుటలో ఆమెకు ఆమె సాటి అని తెలిపారు. పద్మలత అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి అసిస్టెంట్ ప్రొఫెసర్గా బదిలీ కావడం జరిగిందని, అక్కడ కూడా వారి సేవలు మంచి గుర్తింపు వచ్చేలా అందించాలని వారు కోరారు. అనంతరం డాక్టర్ పద్మలత మాట్లాడుతూ తాను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు కొనసాగించిన సమయంలో వైద్యులతో పాటు నర్సులు, ఆఫీసు సిబ్బంది సహాయ సహకారాలతోనే అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రతి గుర్తింపు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికే దక్కుతుందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిస్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హిరేహల్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి వారి పోలీస్ సిబ్బందితో పాటు సోమలాపురం చెక్ పోస్ట్ సిబ్బంది కలిసి బొమ్మనహల్ మండలం కొలగానహల్లి గ్రామానికి చెందిన వన్నూర్ స్వామి అనే వ్యక్తి నుంచి 140 టెట్రా ప్యాకెట్స్ (90ఎంఎల్) స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనది. అలాగే నాగలాపురం గ్రామానికి చెందిన అనిల్ కుమార్ అనే వ్యక్తి ని పట్టుకుని అతని వద్ద నుండి 96 టెట్రా ప్యాకెట్స్ (90ఎంఎల్), మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైందని ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు.

## విద్యుత్ తీగలు తగిలి మంటలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు విద్యుత్ కార్యాలయం ఎదుట విద్యుత్ తీగలు తగిలి మంటలు రేగడంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద నిప్పు రాసుకుంది. అంతకుముందు ఐచర్ వాహనానికి విద్యుత్ వైర్లు తగలడంతో కొద్దిసేపు రోడ్డుపై వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. ఐచర్ వాహన డ్రైవర్ జాగ్రత్తతో వెంటనే వాహనాన్ని నిలిపివేయడంతో అటువైపు ఆర్టీసీ బస్సు నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వెంటనే విద్యుత్ శాఖ వాళ్ళు విద్యుత్ ను ఆపివేసి మరమ్మతులు చేపట్టారుకనేకల్లు విద్యుత్ కార్యాలయం ఎదుట విద్యుత్ తీగలు తగిలి మంటలు రేగడంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద నిప్పు రాసుకుంది. అంతకుముందు ఐచర్ వాహనానికి విద్యుత్ వైర్లు తగలడంతో కొద్దిసేపు రోడ్డుపై వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. ఐచర్



వాహన డ్రైవర్ జాగ్రత్తతో వెంటనే వాహనాన్ని నిలిపివేయడంతో అటువైపు ఆర్టీసీ బస్సు నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది వెంటనే విద్యుత్ శాఖ వాళ్ళు విద్యుత్ ను ఆపివేసి మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ వైర్లను తగలకుండా మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అక్రమ మద్యం రవాణా

**-ఇద్దరు వ్యక్తులు అరెస్ట్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాయి నగర్ లోని హోటల్ వద్ద ఆంధ్ర అండ్ కర్ణాటక మద్యం అమ్ముతున్న వనం లక్ష్మీనారాయణ, అతని భార్య వనం గంగమ్మలను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి మూడు ఆంధ్ర లిక్కర్లు, పది ఎన్టిపిఎల్ కర్ణాటక టెట్రా ప్యాకెట్స్ ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాబడిన సమాచారం మేరకు ఏఎస్ఐ పుట్టప్ప, కానిస్టేబుల్ అబ్దుల్, శశికళ సహకారంతో ఈ అక్రమ మద్యం రవాణాను చేదించినట్లు తెలిపారు. పట్టణంలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మిన, రవాణా చేసిన, గంజాయి అమ్మిన, మట్కా అండ్ పేకాట ఆడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. పై సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే సిఐ నెంబర్ 944 0796831 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# సొమ్ము రికవరీ చేసిన వన్ టౌన్ పోలీసులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎల్సికేపురంలో వారం రోజుల కిందట అమృతవల్లి అనే ఓ మహిళ దుకాణంలో ముగ్గురు వ్యక్తులు కత్తితో దాడి చేసి,బెదిరించి గొలుసు, కమ్మలు వెండి పూత వినాయక విగ్రహం దొంగతనం చేసి పారిపోయారు. బాధితురాలు అమృతవల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా 24 గంటల్లో ఇద్దరు వ్యక్తులను సిఐ సుబ్రహ్మణ్యం అరెస్టు చేయడం జరిగింది. అనంతరం మరొక వ్యక్తిని గాలించి పట్టుకొని, తమదైన శైలిలో విచారణ చేపట్టగా ఆ దొంగ నుండి గొలుసు, కమ్మలు, వెండి పూతతో పూసిన వినాయక విగ్రహమును స్వాధీనం చేసుకొని బాధితురాలు కు అందజేశారు. ముగ్గురు దొంగల్లో ఒకరు మైనరు, మరొకరు బాల నేరస్థుడు, తన్వీర్ కలిసి ఈ దొంగతనం చేశారని సిఐ తెలిపారు. సొమ్ము రికవరీ పట్ల వార్డు కౌన్సిలర్ బుశెట్టి రామకృష్ణ, బాధితురాలు అమృతవల్లి వన్ టౌన్ సిఐకు సిబ్బందికి కృతజ్ఞతలను తెలియజేశారు. రికవరీని కొన్ని రోజుల్లోనే కవర్ చేయడంలో సిబ్బందిని, సిఐ సుబ్రహ్మణ్యం ను డిఎస్పి శ్రీనివాసులు అభినందించారు.

## ఘనంగా పోషణ పక్వాడ ముగింపు





**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 9 నుండి 23వ తేదీ వరకు పోషణ పక్వాడ కార్యక్రమంలో నిర్వహిస్తూ శనివారం ముగింపు నిర్వహిం చారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో కొక్కంటి, గందోడవారిపల్లి, సెక్టార్ పరిధిలో అన్ని అంగన్వాడి కేంద్రాల లో.. మరో ఐసిడిఎస్ సూపర్వై జర్ జయమ్మ ఆధ్వర్యంలో తనకల్లు, ఈతోడు సెక్టార్లలో ఘనంగా పోషణ పక్వాడ ముగింపు వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గర్భవతులు, బాలిం తలు, పిల్లలు, కిషోర్ బాలికలు పోషణ తక్కువై రక్తహీనతకు గురికాకుండా ఉండా లంటే అంగనవాడి కేంద్రాలలో ఇస్తున్న పౌష్టిక ఆహారంతో రక్తహీనత మొదలైన సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ప్రభు త్వము ఇలాంటి కార్యక్రమాలు నిర్వహి స్తున్నారని, ప్రతిరోజు మనం తినే ఆహారం ధాన్యాలు, చిరుధాన్యా లు, స్థానికంగా దొరికే ఆకుకూరలు, కూరగా యలు పాలు పండ్లు తీసుకోవాలని సూచిం చారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ మాట్లాడు తూ అధిక పోషణ గల చిరుధాన్యాలు, రాగులు, పెసలు, కొర్రలు లతోపాటు పోషక విలువలు గల ఐరన్ ఎక్కువ ఉన్న పదార్థాలను తినాలని వివరించారు. కార్యక్ర మంలో అంగన్వాడి కార్యకర్తలు రామక్క, భారతి, మీనాక్షి, రాజీ, చంద్రకళ, అరుణ, రమణమ్మ, మేనకా, రమాదేవి, తనకల్లు అంగన్వాడి కార్యక ర్తలు కేవి రమ, నాగర త్నమ్మ, వెంకటమ్మ, మంజుల, మాధవి, రమాదేవి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అనంత



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,**
నగరంలోని భాగ్యనగర్ ఆరవ క్రాస్ లో ఉన్న మస్జిద్ ఏ రజా లో శనివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మసీదు ముతవల్లి జహీర్ నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వారు పాల్గొని ముస్లింలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని తెలిపారు. రంజాన్ మాసంలో చేసే ప్రతి పుణ్యకార్యం దాని ప్రతిఫలం పెద్ద సంఖ్యలో ఉంటుందని తెలిపారు. అనంతపురం నగరంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ఇఫ్తార్ విందులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రంజాన్ మాసం ప్రత్యేకమైనదని ఈ మాసంలో దానధర్మాలకు ముస్లింలు అధిక ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. రంజాన్ మాసం ప్రతి ఒక్కరూ అత్యంత పెద్ద సంఖ్యలో ప్రార్థనలను చేయాలని నగరం జిల్లా రాష్ట్రం కోసం ప్రత్యేక దువా ను ఆచరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు ముస్లింలు పెద్ద ఎత్తున ఆలింగణం చేసుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్ల బేగ్, కార్పొరేటర్ రహంతుల్లా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మన్న, హనుమంత రెడ్డి, నరసింహ, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# వైస్సార్సీపీ ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన





**-ఉరవకొండ ఇందిరానగర్లో పర్యటించిన వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల కోసం ప్రచారం నిర్వహిస్తున్న ఉరవకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. శనివారం ఉరవకొండ పట్టణంలోని ఇందిరానగర్ లో వైస్సార్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ఆ ప్రాంత ప్రజలు పూలమాలలతో స్వాగతం చెబుతూ బ్రహ్మరథం పట్టారు. ఆప్యాయంగా ఇళ్లలోకి ఆహ్వానించారు. తొలుత రెండవ రోడ్డులో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ చైర్మన్ మంజుల, మాజీ ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరా,పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల రమేష్ తదితరులు ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్తించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే మళ్ళీ రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు జగనన్నకే మా ఓటు అంటూ వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, ఎంపీపీ నరసింహులు, జెడ్పిటిసి పార్వతమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, ఎంపిటిసి అంగదాల గీతా, మాజీ ఎంపిటిసి సుద్దాల వెంకటేష్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, వజ్రకరూరు సర్పంచ్ మొనలిసా, పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, ఎంపిటిసిలు ఈడిగా ప్రసాద్, హెూన్నూరు సాబ్, మాజీ ఎంపిపిలు ఏసీ ఎర్రిస్వామి, చందా చంద్రమ్మ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ సుబ్బలక్ష్మి, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, నాయకులు బసవరాజు, ఓబన్న, స్థానిక నాయకులు అంగదాల అంజి, సుద్దాల సురేష్, పెయింటర్ సీనా, నాగేంద్ర, వెంకటేష్, రాము, శ్రీనివాసులు రెడ్డి, వీరారెడ్డి, రంగుల సురేష్, కుల్లాయి, పట్టణ మైనారిటీ నాయకులు ఆసిఫ్, మీరం బాషా, పామిడి సలీమ్, వడ్ల సలీమ్, బొంబాయి సెట్ మైను,బేలగల్ షమ్ము, యూసుఫ్, బేల్దార్ శర్మస్, వార్డు సభ్యులు శర్మస్, ఓబులమ్మ, వసికెరీ మల్లికార్జున, ఇతర వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం

## కేజీబీవీ స్కూల్‌కు ఆర్థిక సహాయం



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** స్థానిక కస్తూరి భాయ్ స్కూల్లో నీటి వసతులు ఉన్న మోటర్ లేక ఇబ్బందులు పడుతున్న స్కూల్ పిల్లలకు రూరల్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ బండ్లపల్లి మదనం మోహన్ రెడ్డి మోటర్ కొనుగోలు కోసం 40 వేల రూపాయలు రాడ్స్ అడ్వైజర్ తలమర్ల సంజీవరెడ్డి ద్వారా ప్రిన్సిపల్ సౌజన్య కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మనిగే విజయ్ కుమార్ సూర్యనారాయణ రెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది

# హనుమంత వాహనంపై విహరించిన శ్రీవారు

**కదిరి, మేజర్ న్యూస్ :**శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఉత్స వాలలో భాగంగా శనివారం రాత్రి స్వామి వారు హనుమంత వాహనంపై తిరుమాడ ల వీధులలో విహరిం చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆచార్య రిత్వికులు నిర్వహించి ఆపై యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం స్వామివారిని మంట పోత్సవానికి తీసుకు వచ్చారు. హనుమంత వానంపై విహరిస్తున్న శ్రీవారిని తిరుమాడ వీధులలో భక్తులు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహిం చారు. హనుమాన్ వాహనంపై ఉన్న శ్రీవారిని దర్శించుకుం టే సకల పాపాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం. స్వామివారు ఊరేగింపు ముందు కళాకారులు వాయి ద్యాలతో వాయిస్తూ ఉత్సవాన్ని కొనసాగిం చారు. భజన కళాకా రులు భక్తి గీతాలు ఆలపిస్తూ స్వామివారి ఉత్సవం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు,





ఆలయ అర్చకులు పాల్గొ న్నారు. హను మంత వాహనం సందర్భంగా కదిరి డిఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో సిఐ పుల్లయ్య, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బందో బస్తు చర్యలు చేపట్టారు.

5వ వర్ధంతి



పల్లపు జయరాం (లారీ ఓనర్)
మరణం : 24-3-2020
నీవు మా నుండి భౌతికంగా దూరమైనా నీ జ్ఞాపకాలు మమ్మ వీడలేదు...
నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా దేవుడిని ప్రార్థిస్తూ...అశృనయనాలతో...
భార్య : పల్లపు నర్సమ్మ
కుమారుడు : పల్లపు గంగాధర్, పంచాయతి కార్యదర్శి
కోడలు : పల్లపు భార్గవి
కుమారుడు : పల్లపు గజేంద్ర, సిస్టమ్ మేనేజర్, బెంగుళూరు
కూతుర్లు : సరిజ
అల్లుడు : శ్రీహరి
కుమ్మరవాండ్లపల్లి, కదిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.



# అంధత్వ రహిత సమాజ స్థాపన పీస్ వెల్ఫేర్ సొసైటీ ముఖ్య ఉద్దేశం

**సత్యసాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్:** అందుత్వ రహిత సమాజ స్థాపనే పీస్ వెల్ఫేర్ సొసైటీ ముఖ్య ఉద్దేశమని డాక్టర్ బొగ్గు సురేష్ పేర్కొన్నారు. పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆప్టో మెట్రిస్ట్ దినోత్సవం పుట్టపర్తి శిల్పారామం ఆడిటోరియంలో విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బొగ్గు సురేష్ అధ్యక్షత వహించగా విదేశీయులై నా హెల్గో హెూస్ట్ లచే జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో టైటాన్ ఐ ప్లస్ రీజనల్ మేనేజర్ రాజారెడ్డి, గ్రీన్ భారత్ శంకర్ నారాయణ, విజయ లక్ష్మమ్మ రఘుపతి, సత్యనారాయణ, ప్రజాపతి, ఇటికింటి మహేష్ డాక్టర్ యువరాజ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అల్ట్రా విజన్ ఐ హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ బొగ్గు సురేష్ మాట్లాడుతూ పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాక, వేలాది మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు చేయడమే లక్ష్యంతో విద్యార్థులను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అందులో కంటి జబ్బులను గుర్తించిన వారికి పుట్టపర్తి లోని సత్యము గుడి వద్ద గల అల్ట్రా విజన్ ఐ ఆసుపత్రి ఆసుపత్రి ద్వారా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కోటి మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, లక్ష మందికి కంటి ఆపరేషన్లు చేయాలని, పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే పీస్ వెల్ఫేర్ సొసైటీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థకు మంచి సేవలు అందించిన వాలంటీర్లకు, విద్యార్థులకు , డాక్టర్ బొగ్గు సురేష్ ఆధ్వర్యంలో అవార్డులను ప్రధానం చేశారు. పలువురు ప్రముఖులకు సత్యసాయి చిత్రపటం అందజేసి వారిని సన్మానించారు. అనంతరం పుట్టపర్తి ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ విద్యార్థులు అలరించిన నృత్య ప్రదర్శన సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సి వి ప్రసాద్, లక్ష్మీ రెడ్డి ,శ్రీదేవి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. అమరవీరులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ అమృత్వం వర్ధిల్లాలి, అమరవీరుల ఆశయాలని కొనసాగిద్దాం, ఇంక్విలాబ్ జిందాబాద్, సామ్రాజ్యవాదం నశించాలి అన్న నినాదాలు చేయడం జరిగినది. భారత స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అమరులైన కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఉరిశిక్షకు గురై నేటికీ 93 సంవత్సరాలు అవుతున్నది. అయినా వారి అమరత్వం ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కార్యదర్శి బి, సురేష్, పట్టణ కార్యదర్శి చిన్నా, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు పట్టణం అధ్యక్షులు, కార్యదర్శి హనుమంతు, రామాంజనేయులు, కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, కృష్ణ, నారాయణ, నారాయణస్వామి, భాష, షేక్షావలి, ఆటో కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల రెమ్యూనరేషన్ పెంపు హర్షనియం..

**వైఎస్ఆర్‌టిపిఏ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి**

**అనంతపురం విద్య,మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షల నిర్వహణ సిబ్బందికి రివ్యూ నరేష్ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల అనంతపురం జిల్లా వైఎస్ఆర్టిపిఏ శాఖ హర్షం వ్యక్తం చేసింది. పరీక్షల కోడింగ్ వర్క్, స్పాట్ వాల్యుయేషన్ నిర్వహణ సిబ్బందికి వేతన రేట్లు పెంచుతూ గత సంవత్సరం తీసుకున్న నిర్ణయం ఈ సంవత్సరం అమలు చేయడం లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కల్ప లతా రెడ్డి, ఎం.వి రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వైయస్సార్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి కృషి ఎనలేనిదని వై ఎస్ ఆర్ టి ఏ జిల్లా శాఖ అధ్యక్షులు నాగిరెడ్డి, శ్రీధర్ గౌడ్, జీవీ రమణప్ప, చెన్నారెడ్డి, గోవిందరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, కృష్ణా నాయక్,నారాయణ, రామకృష్ణ కంబగిరి రాముడు గంగాధర్ రెడ్డి సురేష్ బాబు పల్లుగ ప్రసాద్, జిల్లానాయకులు విశ్వనాథ్ రెడ్డి, సుధా కిరణ్ లు పేర్కొన్నారు.

# క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం

**అంతర్జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ (టిబి) వ్యాధి దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అవును మనం క్షయ వ్యాధిని అంతం చేయగలం అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికీ మన దేశంలో ప్రతి రోజూ 1400 మందికి పైగా ఈ వ్యాధి వల్ల మరణిస్తున్నారంటే... ఈ వ్యాధి ఎంత ప్రాణాంతకరమో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యాధికి నివారణ, చికిత్స ఉన్నా... వ్యాధి గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల వ్యాధి నిర్ధారణ, చికిత్సలో మరియు టిబి సమూల నిర్మూలనలో ఎన్నో అవాంతరాలు ఎదురవుతున్నాయి. ఈ క్షయ వ్యాధి 'మైకోబాక్టీరియం ట్యుబర్క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఊపిరితిత్తులు లేదా గొంతు టిబి ఉన్న రోగి దగ్గినప్పుడు లేదా మాట్లాడినప్పుడు వెలుబడే తుంపరలు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి పీల్చినప్పుడు ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. టిబి వ్యాధి సాధారణంగా ఊరిపితిత్తులకు సంక్రమిస్తుంది. కొన్ని సార్లు ఈ వ్యాధి మెడ చుట్టూ ఉన్న లింఫ్ గ్రంథులకు (లింఫ్ నోడ్ టిబి), వెన్నెముకకు (స్పైన్ టిబి), మెదడు (టిబి మెనింజైటిస్), గుండెకు, ఎముకలకు మరియు కీళ్లకు ఇలా మన శరీరంలో ఏ అవయవానికైనా రావచ్చు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారు ఈ వ్యాధి బారిన పడతారు.

ఊపిరితిత్తుల టిబి వచ్చిన వారికి దీర్ఘకాలికంగా దగ్గు (రెండు వారాలకు మించి), గళ్ల పడడం, జ్వరం, ఛాతీనొప్పి, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కొన్నిసార్లు దగ్గినప్పుడు రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు ఉన్నవారు సరైన సమయంలో సంప్రదిస్తే, వారికి ఛాతి ఎక్స్రే లేదా సి.టి స్కాన్, గళ్ల పరీక్ష మరియు టిబి రెసిస్టెన్స్ వంటి వివిధ పరీక్షలు నిర్వహించి ఈ వ్యాధిని గుర్తిస్తారు. సరైన సమయం లో వ్యాధి నిర్ధారణ చేస్తే మందులతో ఈ వ్యాధిని వంద శాతం నయం చేయవచ్చు. అయితే ఈ చికిత్స సమ యం 6 నెలల వరకు ఉంటుంది. ఈ 6నెలల సమయంలో, పల్మోనాలజిస్ట్ వైద్యుని పర్యవేక్షణలో క్రమం తప్పకుం డా మందులను వేసుకోవాలి. కొంత మంది కొన్ని వారాల చికిత్స అనం తరం జ్వరం, దగ్గు వంటి లక్షణాల నుండి ఉపశమనం పొందాక, వైద్యులను సంప్రదించకుండా మందులు వేసుకోవడం మానేస్తారు. ఇలాంటి వారిలో మందులకు లొంగని టిబి (డ్రగ్ రెసిస్టెంట్ టిబి) లేదా టిబి జబ్బు రెండోసారి రావడం, ఊపిరితిత్తులలో దీర్ఘకాలిక సమస్యలు వేధించడం జరగచ్చు. డ్రగ్ రెసిస్టెంట్ టిబి వచ్చిన వారు ద్వితీయ శ్రేణి టిబి మందులు 9 నుండి 24 నెలల వరకు వాడాల్సివస్తుంది. ఈ చికిత్సలో వాడే మందులకు ఒకింత దుష్ప్రభావాలు ఎక్కువ కనుక, తరుచూ రక్త పరీక్షలు,గుండె పరీక్షలు, వినికిడి మరియు కంటి పరీక్షలు చేయాల్సి వస్తుంది. టిబిని త్వరగా గుర్తించడం, 6 నెలల చికిత్స క్రమం తప్పకుండా వాడడం ద్వారా చాలా వరకు ప్రమాదకర డ్రగ్ రెసిస్టెంట్ టిబి పెరగకుండా నియంత్రివచ్చు.మాస్క్ ధరించడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు చేతి రుమాలు అడ్డుపెట్టుకోవడం వంటి జాగ్రత్తల ద్వారా టిబిని అరికట్టవచ్చు. మనమందరం బాధ్యతతో వ్యవహరించి టిబిని సమూలంగా నిర్మూలిద్దాం.



**డాక్టర్. యశోవర్ధన్ మంగిశెట్టి**
కిమ్స్ సవీరా, అనంతపురం

# భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాం

**- ఏఐఎస్ఎఫ్**



**హిందూపురం మేజర్ న్యూస్:** స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని శనివారం నాడు స్థానిక హిందూపురం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విగ్రహారానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు. అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు, యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ మూర్తి, నాయకులు దేవరాజ్ ,వేణుగోపాల్, పవన్, కార్తీక్, వరుణ్ కుమార్, చరణ్ ,వినీత్, సునీత, చందన తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న గోరు ముద్దలో నాణ్యత లేదు

**విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టడం లేదు**

**పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు**

**కణేకల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరుముద్ద లో నాణ్యత లేదని విద్యార్థులకు కడుపునిండా కూడా పెట్టడం లేదని పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. కణేకల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన శనివారం తనిఖీ చేశారు. ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టడం లేదన్నారు. కణేకల్ డివిజన్ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో జగనన్న గోరుముద్ద నాణ్యత పాటించడం లేదని అదేవిధంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీల నిర్వాకం వల్ల విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. కావున తక్షణం కణేకల్ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల న్నీ కూడా మధ్యాహ్నం భోజన పర్యవేక్షణ చేయాలి, ఏజెన్సీలో అవకతవకలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు కడుపునిండా భోజనం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ పీడీఎస్యూ నాయకులు వంశీ, చిన్న, సుమంత, భరణి, విజయ్, సూరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురికి చేయూత

### క్రీడా వివాహ వేడుకకు వైద్య సాయం కోసం సాయం అందించిన ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం చెందిన పలువురికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్రీనాథ్ పలువురికి అప్పన్న హస్తం అందించి నిరుపేదల పట్ల తాను చేస్తున్న సాయం పట్ల పలు నిరుపేద కుటుంబాలు ప్రజలు బద్వేనాయకుని అభినందిస్తున్నారు. శనివారం కళ్యాణదుర్గం పట్టణంలోని సంస్థ కార్యాలయంలో బెలూప్ప మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన సంతోష్ ఆగ్రాలో జరుగు జాతీయ స్థాయిలో లాక్రోస్ క్రీడలకు ఎన్నికై క్రీడకు సంబంధించిన కిట్లు మరియు రవాణా ఖర్చులకు సంబంధించి 15 వేల రూపాయలు అదేవిధంగా చిత్తూరు మండలం బసంపల్లి గ్రామానికి చెందిన రాజ్ కుమార్ కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది అనంతపురం లోని సవేరా ఆసుపత్రిలో జరుగు ఆపరేషన్ కోసం 20వేల రూపాయలు అందించారు. అదేవిధంగా కంబదూరు మండలం వెంకటం పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం మల్లమ్మ కూతురి వివాహ కార్యక్రమానికి సంబంధించిన బట్టలు సరుకులకు గాను పదివేల రూపాయలు ఇన్ఫివిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్రీనాథ్ అందించి తమ సేవా గుణాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ బద్రి నాయక్ మాట్లాడుతూ నిరుపేదరికంలో విద్యా వైద్యం అందకుండా దూరమై నష్టపోకుండా ఉండేందుకు తన వంతు సహాయంగా ట్రస్ట్ తరపున సాయం అందిస్తానని ఒక్కరితో సాయం చేయడం ప్రారంభించి నేడు వందలాది మందికి సాయం చేసే అదృష్టం కల్పించడం చాలా సంతోషంగా ఉందని నిరుపేదలు ఎవరైనా వైద్య విద్య వంటి సమస్యలతో బాధపడుతూ నా సంస్థ దృష్టికి తీసుకువస్తే వారికి మా వంతు సహాయ సహకార కార్యక్రమాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్రి నాయక్ ట్రస్ట్ సభ్యులు కరణం రాము, సిట్టూరు ఎమ్మెస్ హనుమంత రాయుడు, లోకేష్, సూర్య టెక్స్టైల్ యజమాని సురేష్, ఉపాధ్యాయులు తిప్పేస్వామి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### హిందూపురం పార్లమెంట్ స్థానం

## బిజెపికి కేటాయించాలి

### - బిజెపి నాయకుల డిమాండ్



హిందూపురం మేజర్ న్యూస్ : రానున్నఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో భాగంగా హిందూపురం పార్లమెంట్ స్థానం బిజెపికి కేటాయించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో నీ ప్రెస్ క్లబ్ లో బిజెపి నాయకుల విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. లేపాక్షి, హిందూపురం రూరల్, చిలమత్తూరు మండలాల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి,చక్రపాణి రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాభివృద్ధి,ప్రజా సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతగానో ఆదుకున్నాయని తెలిపారు. హిందూపూర్ పార్లమెంట్ స్థానంలో బిజెపి గతంలో కన్నా ప్రస్తుతం ఎంతోగానో బలపడిందని ఇలాంటి తరుణంలో హిందూపురం పార్లమెంట్ స్థానం బిజెపి కి కేటాయిస్తే అత్యధిక మెజార్టీ సాధించడానికి అవకాశం ఉందని తెలిపారు. బిజెపి టిడిపి జనసేన పొత్తులో భాగంగా టిడిపికి చెందిన బి.కె పార్థ సారథి కి పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు ఆ పార్టీ ప్రకటించిందని అయితే దీని పట్ల మూడు పార్టీలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. పొత్తులో భాగంగా ఏ పార్టీ అభ్యర్థికి ఎంపిక చేసినప్పటికీ తాము వారి గెలుపు కోసం పనిచేస్తామని అయితే బిజెపికి ఇస్తే మరింత మెరుగ్గా మెజార్టీ సాధించడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు.అంతేకాకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం హిందూపురం పార్లమెంట్ నియోజక వర్గం లో బిజెపి ఎంపీగా ఉంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఏమైనాప్పటికీ హిందూపురం పార్లమెంట్ స్థానం బిజెపికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు., ఈ కార్యక్రమంలో జిల్లా ఓ బి సి యువమోర్చా ఉపాధ్యక్షుడు బాబు ప్రసాద్ ,లేపాక్షి మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు నాగభూషణ, నరసింహులు, నాయకులు చరణ్, ప్రదీప్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టంగా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుపై ప్రత్యేక దృష్టి





- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి
- కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తో కలసి జాయింట్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ ను పకడ్బందీగా, పటిష్టంగా అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి పేర్కొన్నారు. శనివారం కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎం కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్, మెటీరియల్ రూమ్ లను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తో కలసి జిల్లా కలెక్టర్ జాయింట్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎం కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్ లలో అన్ని రకాల ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని, మార్కింగ్, బ్యారి కేడింగ్ పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమల్లోకి రావడం జరిగిందని, ఏప్రిల్ 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం జరుగుతుందని, అనంతరం అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ అనౌన్స్మెంట్ నుంచి నోటిఫికేషన్ వరకు మధ్యనున్న సమయంలో ఎంసిసి అమలుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎంసిసి సంబంధించి ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ భవనాల్లో పోస్టర్లు, వాల్ రైటింగ్స్, బ్యానర్లు, హోర్డింగ్స్, తదితర అన్ని మొదటి 24, 48 గంటల్లోనే తొలగించడం జరిగిందన్నారు. ప్రైవేట్ చోట్ల ఉన్న పెద్ద వాల్ రైటింగ్స్, హోర్డింగ్స్ తొలగించామని, చిన్నపాటి పోస్టర్స్, స్టిక్కర్స్, ఫ్లాగ్స్ అలా చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎంసిసి అమలుపై అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తి చేసి సిద్ధంగా పెట్టుకోవడం జరిగిందని, జిల్లాలో మొదటి రాండమైజేషన్ కోసం ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, ఏప్రిల్ 12వతేదీకి మొదటి రాండమైజేషన్ చేసుకున్న అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి అన్ పోల్డ్ ఈవీఎంలను పంపించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే జిల్లా ఎస్పీతో కలిసి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎం కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్ లను జాయింట్ పరిశీలన చేశామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలికంగా స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసుకుని గ్రౌండ్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. తాత్కాలికంగా స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశాక భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ ఏర్పాట్ల విషయమై అధికారులకు సూచనలు జారీ చేశారు. స్వీప్ యాక్టివిటీలు జరుగుతున్నాయని, ఓటర్ టర్నవుట్ చాలా పెద్ద సవాలుతో కూడుకున్నదని, ప్రతి నియోజకవర్గంలోనూ తక్కువగా పోలింగ్ శాతం నమోదైన 10 పోలింగ్ స్టేషన్లను గుర్తించి ఆ ప్రాంతాలను పరిశీలించి పోలింగ్ ఎందుకు తక్కువగా నమోదు అవుతుంది, పోలింగ్ శాతం ఎలా పెంచాలి అనేదానిపై ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో, ప్రతి నియోజకవర్గంలోని ఆర్ఓల హెడ్ క్వార్టర్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అవి పని చేస్తాయని, ఎంసిసికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీ-విజిల్ యాప్ నుంచి వచ్చిన ఫిర్యాదులు 100 నిమిషాలలోపు పరిష్కరించడం జరుగుతోందని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు ఇచ్చినా 24 గంటల లోపు విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయని, వాలంటీర్లు రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని కొందరిని తొలగించడం జరిగిందని, ఎవరూ ఎలాంటి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని సర్క్యులర్ ఆదేశాలు ఇచ్చామని, ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగిస్తామన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం, రాప్తాడు, ఉరవకొండ నియోజకవర్గాలకి అంతర్రాష్ట్ర సరిహద్దులు ఉన్నాయని, అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఎఫ్.ఎస్.టీలు, ఎంసిసి, వి.ఎస్.టీ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అనౌన్స్మెంట్ నుంచి నామినేషన్ల వరకు ఎలాంటి ఉల్లంఘనలు ఉన్నా, మద్యం, డబ్బు, ఇతర వస్తువుల అక్రమ రవాణా జరుగుతున్నా సీజర్స్ చేయడం జరుగుతుందన్నారు. సరిహద్దు చెక్పోస్టులో సీజర్స్ జరుగుతున్నాయని, వెబ్ కెమెరాలను ఏర్పాటు చేసి జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి మానిటర్ చేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో చాలా పకడ్బందీగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ రాణి సుస్మిత, డిఎస్పీ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు

### విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిస్తాం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బ్రిటిష్ బానిసత్వ సంకెళ్ల నుండి భారతదేశ దాస్య శృంఖలాలను తెంచడానికి 23ఏళ్ల వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు భీమేష్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు హారుణ్ రషీద్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విప్లవ వీరుడు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ వర్ధంతి వేడుకలను వేరువేరుగా ఆర్ ఎస్ యు, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధన స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలన్నారు. దేశంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను, అరాచక పాలనను రూపుమాపేందుకు యువత కృషి చేయాలన్నారు. దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ 23 ఏళ్ల వయస్సులోనే ఎన్నో పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఢిల్లీ నడివీధుల్లో ఎర్ర కాగితాలు పంచుతూ ప్రజల్లో చైతన్యం నింపినట్లు చెప్పారు. ఆంగ్లేయుల నుంచి దేశ ప్రజల విముక్తి కోసం వాళ్లకు వ్యతిరేకంగా పార్లమెంటులో నినాదాలు చేస్తూ పోరాడి వీర మరణం పొందినట్లు కొనియాడారు. నాణ్యమైన విద్య, ఉద్యోగ, ఉపాధి కోసం నిరుద్యోగ యువతీ యువకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అలుపెరుగని పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. విద్యార్థులు, విద్యారంగ సమస్యల పక్షాన తమ వంతు రాజీలేని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు భీమేష్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు హరున్ రషీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు పవన్ సాయి, హేమ సాగర్, రామ్ చరణ్, మనోజ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిల్ సాయి, మారుతి, కార్తీక్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో

# భగత్ సింగ్ వర్ధంతి...

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని శనివారం స్థానిక నేలకు రాజశేఖర్ రెడ్డి భవనం లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ కుమార్ సంతోష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుల్లాయి స్వామి మాట్లాడుతూ.. విప్లవ కిశోరాల స్ఫూర్తితో రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతి అధికారికంగా నిర్వహించాలని.. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమామహేష్ నగర కార్యదర్శి మోహన్, ఏఐఎస్ఎఫ్



భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నగర నాయకులు చందు హరికృష్ణ ఆనంద్ కుమార్ హర్ష పవన్ సమీర్ అశోక్ హర్ష తదితరులు పాల్గొన్నారు.